# ఇంటర్వ్యూ

## అవసరాల ఝాన్సీలక్ష్మి

"అబ్బాయి చదు వేమిటన్నారూ?"

"ఇంటర్"

"మంచిది. ఇంకా పైచదువేమైనా చెప్పిస్తారా?"

"ఎమ్. ఏ.దాకా చెప్పిద్దామని వుంది"

"శుభం! తమ రాబడి?"

"రెండు వేలు వస్తాయి, రెండు మేడలు వున్నాయి."

"చిత్రం."

"మీ అమ్మాయి ఏం చదివిందన్నారు?"

"ఏదో కొద్ది చదువులెండి-తర్డు ఫారం"

"అసలు మావాడికి తనతో సమానమైన చదువుగల పిల్లని చేసుకొందామని వుద్దేశ్యం. నేనే కొప్పడి వద్దన్నాను."

"చిత్రం. దూరదృష్టిపరులు"

"మంచిమాట సెలవిచ్చేరు"

"ఆడపిల్లలకి పెళ్ళిళ్ళయినట్టేనా?"

"మీ దయవల్ల కానిచ్చేను. పాపం వాళ్లి వల్ల నాకేమీ ఖర్చు అవకుండానే గట్టు ఎక్కించేను"

"ఏమిటండోయ్?!!"

"ముగ్గురుకి దగ్గరసంబంధాలే చూసి కట్టపెట్టేను. కట్నాలు ఇవ్వలేదు. అంతకంటే పెద్ద ఉపకారం చేసేనులెండి."

"ఎట్లా?!"

"పై ఆఫీసర్లని పట్టుకొని ఇద్దరికి మంచి ఉద్యోగాలు ఇప్పించేను. మూడవవాడికి సిద్ధంగా వుంది"

"తెలివిగలవారు, సూక్ష్మంలో మోక్షం చూసేరు"

"ఏం తెలివి లెండి, యీ మొగవాళ్ళ గురించి ఎక్కడలేని డబ్బు ఖర్చవుతోంది"

"అంటే—?"

"చదువుల నిమిత్తమే"

"అట్లా అంటారేమిటి, ఈ నాడు ఖర్చు పెడుతున్నారు. రేపు రెండితలకు తేరం వస్తుంది."

"అదేమిటండోయ్! అట్లా అంటున్నారు? మే మేమన్నా సంతలో బేరగాళ్ళమా?"

"అయ్యో ఎంతమాట సెలవిచ్చేరు. నేను సూటుగా అనలేదు"

"అదిగో, పైగా తప్పించుకొంటున్నారు. కొంచెం నాజూగ్గా అన్నారు. అంతే"

"అయ్యో, ఎట్లాగైనా మనం మానవులం! ఆ మాత్రమేనా, నాజూకు చూపించకపోతే ఎట్లా?"

"అసాధ్యుల్లా వున్నారే!!"

"దానికేం లెండి. వ్యవహారం మాట మార్చేము"

"తమరే తేల్చండి"

"తమరు ఏ మాత్రంలో వున్నారో సెలవిస్తే..."

"ఉండడం ఏమిటి లెండి మీకు మాత్రం తెలియదా, రోజులని బట్టి..."

"అదే, తమరి నోటినుండి రావడం ధర్మం - వ్యవహారరీత్యా"

"ఇందులో వ్యవహార మేముంది లెండి. ఈ విషయంలో నాకేం పట్టింపులేదు. మా వాళ్ళ వుద్దేశాలే మీకు చెప్తున్నాను."

"అట్లానేవుండాల్లెండి. కానీయండి"


"నాలుగు వేలు, పైపైన చిన్న చిన్న లాంఛనాలు, ఏదో అడ్డబొట్టు. మీకు మాత్రం తెలియంది ఏముంది"

"అవును లెండి, చాలా పైమెట్టుమీద వున్నారే!"

"ఏమోలెండి, నేను యింకా తగ్గించేను. మా ఆవిడ చెల్లెలు కొడుక్కి ఆరు వేలు యిచ్చేరట! అంచేత ఆ ఫిగర్ నే దృష్టిలో పెట్టుకొంది. ఇంక మా అబ్బాయి మాట చెప్పనే అక్కర్లేదు. వాడి క్లాసుమేటుకి చాలా ఘనంగా చేసేరట, మోటారుసైకిలు, ఇంకా ఏమేమో ఇచ్చారట! తనతో సమానమైనవాడికి అంత ఘనంగా జరిగితే, తనకీ అలా జరగకపోతే నామోషీగా వుంటుందట! నేనే నాలుగు చివాట్లువేసి వూరుకోమన్నాను."

"ఎంత వుదారులు! మీ వంటివారు లేకపోతే లోకం..."

"బాగా సెలవిచ్చేరు. ఏదో సామెత

చర్మబాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనిమై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబీ గ్రైప్"




తయారుచేయువారు:

దిసౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.

చెప్పినట్లు అద్దాల్లో బిడ్డలుగాని గెడ్డాల్లో బిడ్డలా?"

"బాగా సెలవిచ్చేరు"

"కాలం మార్పు..."

"అవుతే అమ్మాయికి ఏమైనా నగలు—"

"అది మా యిష్టంతో చూసుకొన్న పని"

"చిత్రం"

"మీ అమ్మాయికి సంగీతంలో ఏమన్నా ప్రవేశం వుందా? మా వాడికి యిష్టంలెండి"

"ఎంతమాట. ప్రవేశం ఏమిటి, వసంత కోకిల."

"సంతోషం, చూడండి. కుటుంబపనులు ఏమన్నా వచ్చా? మా వాడి దృష్టిలో ముఖ్యం"

"ఎంతమాట. మిషన్ కంటె!!"

"మంచిది. చూడండి. వంటివంటలో నేర్పరితనం ఏమన్నా వుందా? మా వాడికి రకరకాలుగా కావాలెండి"

"హోటలువాళ్ళు ఎందుకు పనికొస్తారు మా అమ్మాయి ముందు!"

"సంతోషం!"

"చూడండి. అమ్మాయికి వీణ వచ్చా? మా వాడికి సరదాలెండి"

"సందేహం లేదు. అపరసరస్వతి"

"బుద్ధిమంతురాలు; మా వాడికి నచ్చొచ్చు"

"తమరు కట్నం విషయంలో నే కొంచెం ఆలోచించాలి."

"ఇంక నన్ను ఇబ్బంది పెట్టకండి— ఇప్పటికే మావాళ్ళు ఏమంటారో అని జడుస్తున్నా."

"సరే కానీయండి."

* * *

"చిన్న మనవి. ఏదో మా అమ్మాయి తమతో మాట్లాడాలంటోంది ఏదో ఈ కాలం పిల్లలు కాదటండీ?"

"అయ్యో! ఎంతమాట. సరే. రమ్మనండి."

* * *

"నమస్తే!"

"కల్యాణ సిద్ధిరస్తు."

"చూడండి. మా నాన్నగారి ద్వారా తమకి, మీవాళ్లకి. మీ అబ్బాయికి కావలసిన రుచులు, అందచందాలు అన్నీ తెలుసుకొని తృప్తిపొందేరు. సంతోషం!... చూడండి, నేను అడగడం లోకం పూర్తి కాదుగాని, తల్లిదండ్రుల కర్మాగ్రలవల్ల నేనే అడిగవలసి వస్తోంది. పైగా కాబోయే భర్త — లైఫ్ పార్ట్నరు, ఇంకా ఏమేమో అంటారు పెద్దలు. అడిగవలసిన బాధ్యత నాకు వుంది"

"అసాధ్యపుపిల్లలాగున్నావే!"

"చూడండి. మీ అబ్బాయికి హాకీలో ప్రవేశం వుందా? నాకు సరదాలెండి."

"రాదు అనుకుంటాను."

"పోనీ, క్రికెట్ వచ్చా? నాకు యిష్టం లెండి."

"వాడు పెద్ద ఆటల్లోకి వెళ్ళడు."

"మీ అబ్బాయి ఇంగ్లీషు పిక్చర్సు లైక్ చేస్తాడా? నాకిష్టంలెండి."

"మావాడు ఒక్క తెలుగు తప్ప—"

"చిత్రలేఖనం వచ్చా? నా దృష్టిలో ముఖ్యం లెండి."

"కళలో ఏమీ ప్రవేశం లేదు."

"సాయంత్రం బీచికి, పార్కులకి వెళ్లడం వుందా? నా కిష్టంలెండి"

"వాడు సాధారణంగా ఎక్కడికిపోడు. వి మెన్స్ క్లబ్ కి తప్ప"

"అవుతే, చతుర్ముఖరామాయణ పారాయణుడన్న మాట?"

"ఏమో! అయినా కాలక్షేపం కోసమే"

"బాగానే వుంది... చూడండి. మీ అందరికీ నేను నచ్చాను— నాలో సమర్థత వుంది కాబట్టి; ఇంక మీ అబ్బాయిలో ఏ సమర్థతా లేనట్లు కనిపిస్తోంది. కాబట్టి అన్‌ఫిట్ చేస్తున్నాను. క్షమించండి. పైగా షాపులో వస్తువుల్లా మమ్మల్ని మీరే నాణ్యం చేసేరు. ఆ పని మాది. ఏందు చేతనంటే కట్నం అన్న పేరుతో మీ అబ్బాయిని మేము కొంటున్నాము. సరే, దానికేమిలెండి. ధనం చూసివచ్చే భర్తలవల్ల సౌఖ్యం పొందుతానని నమ్మే మూర్ఖురాలని కాదు. దయవుంచి మీరిక వెళ్ళవచ్చు. మీ ఇంటరెవ్యూకు నమస్తే!!"

"ఆఁ!.. ఆఁ ఆఁ!!"

★


మనోహరమైన కేశములకు సులభమైన కిటుకు

టాటావారి

సుగంధిత కొబ్బరి తలనూనె

మరియు షాంపూ




ది టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్.